విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 30, అక్టోబర్ 2023

రైతులను కన్నీరు పెట్టిస్తున్న ఏఈలు

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం నిరీక్షణ

లంచం ఇవ్వనిదే దరఖాస్తు కదలదు..?

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ : దేశ ఆర్థిక ప్రగతికి వెన్నె ముకగా నిలుస్తున్న రైతన్న వ్యవసాయ కనెక్షన్ కోసం కన్నీరు పెడుతున్న పరిస్థితి నేడు నెలకొంటూ ఉంది. వ్యవసాయమే జీవన ఆధారంగా సమాజ అభ్యున్నతకు తోడ్పాటు ఇస్తూ.. బ్రతుకు జీవనాన్ని సాగిస్తూ.. పొలాలలో బోర్ వేసిన రైతులకు నూతన విద్యుత్ కనెక్షన్స్‌తో దరఖాస్తు చేసుకునే సంవత్సరాలు గడుస్తున్న అనుమతి ఇవ్వాలి అంటే కష్టతరంగా మారింది. అనంతపురం జిల్లాలో అన్నదాతల నిరక్షరాస్యత, విద్యుత్ కనెక్షన్లపై నిర్ణీత గడువు పై రైతులకు అవగాహన కల్పించడంలో విద్యుత్ శాఖ లోపాలను కొందరు ఏఈలు అవకాశంగా మలుచుకుని లంచం ఇవ్వనిది దరఖాస్తు ముందుకు కదలని పరిస్థితి నెల కొన్నది?. అనుమతి ఇవ్వాలంటే ఒక రేటు, ఫోల్స్ ఇచ్చేం దుకు మరో రేటు.. ఇచ్చిన ఫోల్స్ తీసుకునేందుకు కిందిస్థాయి సిబ్బందికి మరో కొంత వాటాను ముట్ట చెప్పాల్సిందే... ఇప్పటివరకు ఒక ఎత్తు అయితే ఇక ట్రాన్స్ఫార్మర్, వాటికి అనుసంధానం చేసే కరెంట్ వైర్స్, పోల్స్‌కు బిగించే పరికరాలు సైతం ఇవ్వాలంటే .. ఇంకా రావాలి కాస్తంత ఆలస్యం అవుతుందని. ఏఈలు చావు కబురు చల్లగా చెప్పినట్లు చెబుతారు. ఇక చేసేది లేక పంట పండితే కాస్తయినా డబ్బు వస్తుంది కదా వారిని మరోసారి వారిని సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. గుత్తాదారులు సైతం ట్రాన్స్ఫార్మర్, ఫోల్స్ బిగించేందుకు రైతుల ఆర్థిక స్తోమతను బట్టి తమదైన శైలిలో వసూలు పర్వం కొనసాగిస్తూ ఉన్నారు. ఏఈలు చేస్తున్న తప్పిదాలను రైతులు ప్రశ్నించే హక్కులను పై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళితే చాలు ఏ రైతు అక్కడ ఫిర్యాదు చేయడానికి వెళ్ళాడు.. వెంటనే సమాచారం అందించే విధంగా ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయంలోని కొందరు అటెండర్ల గోప్యంగా సంబంధిత ఏఈలకు సమాచారాన్ని చేరవేస్తూరు. సమాచారాన్ని చేరివేసినందుకు అటెండర్లకు ఏఈలు కార్యాలయాలకు వచ్చినప్పుడు లేదా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా సొమ్మును ఇస్తూ ఉన్నారని రైతులు వాపోతున్నారు. రైతులు ఒక్కో ట్రాన్స్ఫార్మర్‌కు ఏఈలు ఆయా ప్రాంతాల డిమాండ్ ను బట్టి 45 వేల నుండి లక్ష రూపాయలు వరకు వసూలు చేస్తూ తామే డిడి , సర్వీస్ పనులన్నీ మేమే పూర్తి చేస్తామని హామీ ఇస్తారు. పని వేగంగా పూర్తి అవుతుంది కదా అనే ఉద్దేశంతో ఎంతోమంది రైతులు ఆ మొత్తాన్ని అందజేస్తారు. దరఖాస్తు మొదలు ట్రాన్స్ఫార్మర్ బిగించే వరకు వారే నిర్వహణ కర్తలుగా బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తారని రైతులు ఆశిస్తారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వీస్ ధరలకు మించి అన్నదాతలతో దోపిడి పర్వం కొనసాగిస్తున్న నిమ్మకు నీరత్తినట్లు ఉన్నత స్థాయి అధికారులు తెలిసి తెలియనట్లు వ్యవహరిస్తూ

ఉండటం... పట్ల ఆశ్చర్యం వ్యక్తం అవుతుంది. విద్యుత్ సర్వీస్ లైన్ కోసం దరఖాస్తు చేసుకొని, డిడి తీసిన తొలి ప్రాధాన్యతలు ఉన్న రైతు కంటే ఏఈలను సంప్రదించిన, వారికి ముట్టజెప్పిన వారికే ట్రాన్స్ఫార్మర్లు అనుమతులు మంజూరు అవుతున్న లోతుగా పరిశోదాత్మక అధ్యయనం చేయడంలో అధికారుల వైఫల్యాలు బహిర్గతం అవుతున్నాయి. అనుమతులపై విద్యుత్ శాఖ సాంకేతిక విజ్ఞానాన్ని సేవలను రైతులకు తెలియజేయలేకపోవడం లోపాలను ఆసరాగా చేసుకుని కొందరు అధికారులు సహ కారంతో ఏఈలు ఏడాదికి 50 లక్షల వరకు సంపా దిస్తూ ఉన్నారని రైతులు పేర్కొంటున్నారు. ఉన్నత స్థాయి అధికారులు ఇప్పటికైనా రైతుల విద్యుత్ కనెక్షన్లపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి, వాస్తవ అన్వేషణ, అంతర్గత తప్పిదాలను పరిష్కారానికి కృషి, విద్యుత్ శాఖ కార్యాలయ నిర్వహణ సంస్కరణ దిశగా అడుగులు వేయాలని రైతులు కోరుకుంటున్నారు.

హామీపత్రాలు పొందిన లబ్ధిదారులందరికీ ఇళ్ల స్థలాలు

విశాలాంధ్ర-ఉరవకొండ: కోర్టు వివాదంలో ఉంటూ క్లియరెన్స్ అయిన 560 మంది లబ్ధిదారులకు సంబంధించిన హమీపత్రాలు పొందిన లబ్ధిదారులకు దశల వారీగా ఇంటిస్థలాలను రెవిన్యూ అధికారులు చూపుతారని వైసీపీ నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు బసవరాజు, వైఎస్ ఎంపీపీ నరసింహులు, ఉపసర్పంచ్ వన్నప్ప, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీఎర్రిస్వామి, కురుబ, ఎంబీసీ కార్పోరేషన్ల డైరెక్టర్లు గోవిందు, వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి లబ్ధిదారులకు ఇచ్చి మాట ప్రకారం జంగిల్ క్లియరెన్స్ పనులు వేగవంతంగా పూర్తి చేశామన్నారు. దీంతో పాటు నెంబర్ రాళ్లు కుడా పాతించి లబ్ధిదారులకు ఇంటి స్థలాలు చూపడానికి రెవిన్యూ అధికారులు చురుగ్గా పనులు చేస్తున్నా రని తెలిపారు. కావున సోమవారం 589-5 సర్వేనెంబర్ లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో హమీ పత్రాలు పొందిన 10,11,12, 13, 14 వార్డు లబ్ధిదారులు మాత్రమే ఉదయం 10 గంటలకు కొలిమి లే అవుట్లలో స్థలాల వద్దకు రావాలన్నారు. తిరిగి బుధవారం 603, 603 ఏ, 628 సర్వే నెంబర్లలో స్థలాలు చూపుతామని చెప్పారు. దశల వారీగా లబ్ధిదారులకు ఇంటి స్థలాలు చూపించి వారికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సూచన మేరుకు అధికారులు పక్కా ఇళ్లు కూడా మంజూరు చేస్తారన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ఆసిఫ్, ఉపాధ్య క్షుడు ఈడీగా ప్రసాద్, హెన్నూరు సాబ్, పచ్చి రవి, ఎంఏ జీలాన్, శంకర, ఉలిగప్ప, అయ్యర్ దాదు,రఫిక్ పాల్గొన్నారు.

ఉరవకొండలో పోలీసుల కార్డన్ సెర్చ్

విశాలాంధ్ర-ఉరవకొండ: స్థానిక శివరామిరెడ్డి కాలనీలో ఆదివారం ఉదయం ఉరవకొండ పట్టణ సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వ హించి సోదాలు చేపట్టారు. సిఐ మాట్లాడుతూ సమాజంలో పెరుగు తున్న నేరాలను, సంఘ విద్రోహశక్తులను అరి కట్టడానికి ప్రతిఒక్కరు యూనిఫారాలు లేని పోలీసులుగా భావించాల్సిన అవసరం ఉందన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే ప్రశ్నించాలని అవసరమైతే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటస్వామి పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు బికే ఎస్ విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - బుక్కరాయ సముద్రం: ఒక్కరే సముద్రం విద్యార్థి దర్శన తేజ ఎనిమిదో తరగతి రాష్ట్రస్థాయి పోటీల్లో సత్యసాయి జిల్లా, చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అండర్ 14 బాలుర విభాగంలో మైనస్ 20 కేజీలు జూ డో పోటీలలో జమ్ము కాశ్మీర్ జరిగిన రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపికయాడని హెచ్ఎం సుంధర, పిడి గోపాల్ రెడ్డి తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన విద్యార్థికి జూడో అసోసియేషన్ అనంతపురం జిల్లా సీఈవో బాబు, టోర్నమెంట్ ఆర్గనైజర్ ప్రతాపరెడ్డి, లలితమ్మ అభినందించారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు..

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర- అనంతపురం: సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో మహానేత ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ టిడిపిని, నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో టిడిపి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి అన్నారు. నగరంలోని అంబేద్కర్ కాలనీ చెందిన 40 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం అనంతపురం అర్బన్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి అంబేద్కర్ నగర్ కు చెందిన 40 కుటుంబాలను పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ సామాజికవర్గానికి చెందిన 40 కుటుంబాలు పార్టీలోకి రావడం చాలా సంతోషమని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతోందని ఇక 160 రోజులు మాత్రమే సమయం ఉందని అందర్నీ కలుపుకొని సమష్టిగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ నగర అధ్యక్షుడు సాకే వెంకటేష్, బి అర్బన్ టిడిపి అధ్యక్షుడు మారుతి కుమార్‌గౌడ్, దేవల్ల మురళి, చిరోళ్ళ రామాంజనేయులు, సాకే చంద్రశేఖర్, పాల్గొన్నారు.

ఈనెల 30న స్కూల్ గేమ్స్ ప్రారంభం

విశాలాంధ్ర - జేఎన్టీయూ ఏ: అనంతపురం జిల్లాలోని ఈనెల 30 నుంచి జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ ప్రారంభ కానున్నాయి. 30న ఫుట్బాల్ అండర్ 17 ఏజ్ గ్రూప్ , 31న అండర్ 14 ఏజ్ గ్రూప్ విద్యార్థులకు ఆర్ డి టి స్టేడియంలో జరగను న్నాయి అనంతపురం స్కూల్ గేమ్స్ సెక్రెటరీ బి సుగుణమ్మ, సత్యసాయి జిల్లా స్కూల్ గేమ్స్ జి. అంజన్న తెలిపారు. సైక్లింగ్ ఎంపిక పోటీలు 14, అండర్ 17 ఎస్ గ్రూప్ వారికి నవంబర్ 4న గుంతకల్లులో జరగనున్నాయి. సేపక్ తక్రా అండర్ 14,17 ఎస్ గ్రూప్ వారికి ఉరవకొండ హైస్కూల్లో నవంబర్ 7న కబాడీ ఎంపిక పోటీలు వాయిదా వేయడమైనది వీటి తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని వ్యాయామ ఉపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐదు కంప్యూటర్ల అందజేత

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు లక్ష రూపాయల విలువ చేసే 5 కంప్యూటర్లను ఉరవకొండ పట్టణానికి చెందిన విశ్రాంతి కస్టమ్స్ అధికారి పచ్చి వెంకటస్వామి శనివారం సాయంత్రం కళాశాల ప్రిన్సిపాల్ జి.రామకృష్ణకు అందజేశారు. కళాశాల సందర్శనం కోసం వెల్లిన కస్టమ్స్ అధికారికి కళాశాలలో ల్యాబ్ నందు కంప్యూటర్లు కొరత ఉందని అధ్యాపక బృందం తెలియచేయడంతో వెంటనే స్పందించి కంప్యూటర్లను కొనుగోలు చేసి అందజేశారు. పేద విద్యార్థులకు ఉత్తమ చదువు నిమిత్తం తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. కంప్యూటర్లను సద్వినియోగం చేసుకొని విజ్ఞాన అభివృద్ధి సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కళాశాల అధ్యాపక బృందం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పచ్చి రాఘవేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంయుక్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం

- వచ్చేనెల 4వ తేదీ నుంచి ప్రజా సమస్యలపై రాష్ట్ర పర్యటనలు

- మాజీ మంత్రి కాలవ, జనసేన శ్రీనివాసరావు

విశాలాంధ్ర- అనంతపురం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన సంయుక్త ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజాకర్షక పాలన అందిస్తామని మాజీ మంత్రి అనంతపురం టిడిపి అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు, జనసేన చేనేత విభాగం రాష్ట్ర నాయకుడు చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ, జనసేన తొలి సమన్వయ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. టిడిపి ఇన్చార్జిగా మాజీమంత్రి ఎన్ఎండీ ఫరూక్, జనసేన ఇన్చార్జిగా చిల్లపల్లి శ్రీనివాసరావు హాజరుకాగా శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, పీఏసీ అధ్యక్షుడు పయ్యావుల కేశవ్, ఇరు పార్టీల 14 నియోజకవర్గాల ఇన్చార్జిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు అతి కొద్ది సమయం మాత్రమే ఉందని, టీడీపీ, జనసేన ఉమ్మడి కార్యాచరణతో కలిసి పని చేస్తూ వైసీపీని భూస్థాపితం చేస్తామన్నారు. టిడిపి, జనసేన కలిసి ఎన్నికలలో పోటీ చేస్తాయని ప్రకటించడంతో జగన్ రెడ్డి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. ఇరుపార్టీల చిచ్చుపెట్టి విడిపోయేలా చేసేందుకు కూడా జగన్ వెనుకాడడని దాన్ని మనం తిప్పి కొట్టాలన్నారు. గత నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర అభివృద్ధిని తిరోగమనం పట్టేలా చేశాడన్నారు. వై నాట్ 175 అని జగన్ అంటున్నారని, అది సాధ్యమయ్యే పనికాదని, తామే క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. ప్రతిపక్ష నాయకునిగా అమరావతిని అభివృద్ధి చేస్తామని చెప్పిన జగన్ దాన్ని నాశనం చేశారని, ఇప్పుడు రాయలసీమకు కృష్ణా జలాలు ఇవ్వకుండా రైతులను మరింత ఇబ్బందులు పెడుతున్నా దన్నారు. వనరుల దోపిడీ, దుర్మార్గం, దౌర్జన్యాలు... ఈ రాష్ట్రంలో కొనసాగు తున్నాయని, వీటికి అడ్డుకట్ట వేయాలంటే వైసీపీని ఇంటికి పంపక తప్పదన్నారు.

చంద్రబాబుకు రాష్ట్రంలో వస్తున్న ఆదరణను రాజకీయంగా ఎదుర్కోలేక ఎలాంటి తప్పు చేయకపోయినా రాజకీయ కక్షతో జైలుకు పంపించాడని, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టిడిపి, జనసేన సంయుక్తంగా ఏర్పాటు చేసే ప్రభుత్వంలో ఒనగూరే మంచిని వివరించడానికి ఉమ్మడి కార్యాచరణను చేసుకుని ముందుకు నడవాలని దిశా నిర్దేశం చేశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు, రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి జనసేన కలిసి అధికారం చేపట్టి పని చేస్తాయని తెలిపారు.

టిడిపి, జనసేన కలిసి పని చేస్తేనే జగన్ ఇంటికే..

- క్షేత్రస్థాయిలో పరస్పరం సహకరించుకుందాం

- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-రాప్తాడు: టీడీపీ, జనసేన పార్టీల లక్ష్యం ఒక్కటే, ఒక్కరేనని అది ప్రజలకు మంచి పాలన అందించడం, అలాగే సీఎం జగన్‌ని ఇంటికి పంపించడం అని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. అనంతపురంలో ఆదివారం జరిగిన టీడీపీ, జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశంలో వారు పాల్గొన్నారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఒక రాక్షసుడిని ఎదిరించడానికి రెండు పార్టీలు కలిసి పని చేస్తున్నాయి అంటే ప్రజలు కూడా స్వాగతిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో చిన్న చిన్న విభేదాలు ఉంటే వాటన్నింటినీ పరిష్కరించుకుందామని, ఇరు పార్టీలు కలిసి నిర్ణయించే అంశాల మీద పోరాటం చేస్తూనే క్షేత్రస్థాయిలో కలిసి పని చేయాల్సిన అంశాలు కూడా చాలా ఉంటాయని వాటిని ఎప్పటికప్పుడు కలసి చర్చించుకుందామన్నారు. నియోజకవర్గ నాయకులు కూడా ఇలాంటి సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించుకుని ఎప్పటికప్పుడు కార్యచరణ నిర్ణయించుకుంటే బాగుంటుందన్నారు. ఖచ్చితంగా ఈ రెండు పార్టీల ఆధ్వర్యంలో ప్రజలకు మంచి చేసే ఒక ప్రభుత్వం వస్తుందన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత మాట్లాడుతూ జైల్లో చంద్రబాబు పరిస్థితి చాలా కొంతమంది మాత్రమే చూశారని అలాంటి వారిలో పవన్ కళ్యాణ్ ముఖ్యులని, జైల్లోని చంద్రబాబు పరిస్థితి చూసిన వెంటనే ఆయన తాము కలిసి పనిచేస్తున్నామని ఈ ప్రభుత్వాన్ని కూలదోయడమే లక్ష్యమని ప్రకటించారన్నారు. అప్పటినుంచి టిడిపి జనసేన మరింత బలంగా పనిచేస్తూ ప్రజల్లోకి వెళ్తోందని ఇది కచ్చితంగా ఒక కార్యాచరణ ప్రకారం పోతే మంచి ఫలితాలు ఉంటాయన్నారు. చంద్రబాబుని అక్రమ కేసులతో ఏవిధంగా జైలుకు పంపారో.. పవన్ కళ్యాణ్‌ని కూడా వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ ఆయన్ని ఇబ్బందులు పెట్టారన్నారు. చంద్రబాబు యాత్రలకు అడ్డంకులు సృష్టించినట్టే వారాహి యాత్రకు కూడా అనేక అడ్డంకులు సృష్టించారని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో 14 నియోజకవర్గాలు గెలుపే లక్ష్యంగా ముందుకు కదులుదామని పిలుపునిచ్చారు. మరోవైపు ఉమ్మడి కార్యాచరణలో భాగంగా తొలి ప్రధాన్యత రైతు నీటి సమస్యల మీద తీసుకోవాలని ఉమ్మడి జిల్లాల నాయకులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న టిడిపి జనసేన కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారని వీటిపై కూడా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందరం కలిసి జిల్లా ఎస్పీలను కలిసి అక్రమ కేసులు గురించి వివరించడమే కాకుండా మనం చేపట్టబోయే కార్యక్రమాలకు అనుమతులు ఉండేలా చూసుకుందామని అన్నారు.

ప్రతి ఇంటికీ పక్కాగా సంక్షేమ పథకాలు

ఆ ఘనత జగన్ దే.. : ఎమ్మెల్యే పద్మావతి

విశాలాంధ్ర-శింగనమల: రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.నార్పల మండలం గుంజేపల్లి, నల్లపరెడ్డిపల్లి, ఎచ్. సోదనపల్లి, మంగపట్నం, గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు ఎలా అందుతున్నాయో ఆరా తీశారు. జగనన్న పాలన సంతృప్తికరంగా ఉందంటూ లబ్ధిదారులు ఎమ్మెల్యేకు తెలిపారు. ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సత్వరం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి కావాలన్నా ప్రజలు సంతోషంగా ఉండాలన్నా మరోసారి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, నార్పల మండల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమైక్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

మహిళా సమాఖ్య కార్యదర్శి పార్వతి ప్రసాద్

విశాలాంధ్ర-ఉరవకొండ: సిపిఐ పార్టీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య 15వ రాష్ట్ర మహాసభలు ఈనెల 17, 18,19 తేదీలలో నంద్యాల పట్టణంలో జరుగుతాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఉరవకొండ తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి ప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన చరిత్ర ఉందన్నారు. మహిళల హక్కుల కోసం స్వేచ్ఛ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చినప్పటికీ వాటిని అమలు చేయడంలో విఫలమయ్యాయి అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళల హక్కులకు రక్షణ కరువైదన్నారు. మణిపూర్ లో మహిళలపై అత్యాచారాలు దాడులను అరికట్టడంలో కేంద్రం విఫలమైందన్నారు. మహిళ రెజ్లర్ల పై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి నేతలకు కేంద్రం అండగా నిలిచిందన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వంలో కూడా మహిళలపై వేధింపులు అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. మహిళల హక్కులను కాపాడాలని మహాసభలలో కూడా మహిళల అభివృద్ధికి సంబంధించిన అనేక తీర్మానాలు కూడా చేస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా సమాఖ్య నాయకులు వన్నూరమ్మ, సంజమ్మ,, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లకు నాసిరకం ఆహారం సరఫరా..

మహిళా సమైక్య కార్యదర్శి పార్వతి ప్రసాద్

విశాలాంధ్ర-ఉరవకొండ: అంగన్వాడి సెంటర్లకు రాష్ట్ర ప్రభుత్వం నాసిరకమైన విషతుల్యమైన ఆహారాన్ని సరఫరా చేస్తోందని దీనివల్ల చిన్న పిల్లలు, గర్భవతులు బాలింతలు అనారోగ్యాలకు గురవుతున్నారని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఉరవకొండ తాలూకా ప్రధాన కార్యదర్శి పార్వతి ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉరవకొండలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలకి అందిస్తున్న చిక్కిల్లో పురుగులు, మురిగిపోయిన కోడిగుడ్లు, ముక్కిపోయిన బియ్యం, ఖర్జురాల్లో రాళ్లు ఉన్న వాటిని సరఫరా చేస్తోందని దీనివల్ల పిల్లలు ఆరోగ్యం చెడిపోతుందన్నారు. తాము అనేక అంగన్వాడి సెంటర్లను పరిశీలించడం జరిగిందని అనేక సెంటర్లలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. కోడిగుడ్లు ఆహార ప్యాకెట్లు పై సీఎం బొమ్మ వేసుకోవడం లో ఉన్న శ్రద్ధ నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో లేకుండా పోయిందన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ విషతుల్యమైన పోషణగా మారిందన్నారు. జిల్లాలోని శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ఉన్నప్పటికీ కూడా ఇలాంటివి జరగడం శోచనీయమన్నారు. ఆహారాన్ని సరఫరా చేసే కాంట్రాక్టర్లను బ్లాక్లిస్టులో పెట్టాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు సెంటర్లకు రాకుండా ప్రభుత్వం ఇప్పటికైనా కఠిన చర్యలు తీసుకోవాలని చిన్నపిల్లలు బాలింతలు, గర్భిణుల ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు.

రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి..

విశాలాంధ్ర-తాడిపత్రి: రైల్వే స్టేషన్లో దొంగల బెడద ఎక్కువైందని వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆదివారం స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానికి రైళ్లు నడిచే విధంగా చర్యలు తీసుకోవడానికి రైల్వే శాఖకు ప్రయాణికుల అభ్యర్థనలను వంపాలన్నారు. ఫ్లాట్ ఫారంలోనికి రైలు వచ్చిన సమయంలో రిజర్వేషన్ బోగీలు ఏ ప్రాంతంలో నిలుస్తాయో తెలియక ప్రయాణికులు రిజర్వేషన్ బోగీలు నిలబడే చోటికి వెళ్లడానికి పరిగెత్తి కింద పడి ప్రమాదానికి గురైన ఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. దివ్యాంగులను ఫ్లాట్ ఫామ్ మీదికి తీసుకు వెళ్ళడానికి ఏర్పాటు చేయాలన్నారు. ప్రయాణికులు

ఫ్లాట్ ఫామ్ పై వేచి ఉండే సమయాలలో సెల్‌ఫోన్లు, వస్తువులు చోరీకి గురైనాయన్నారు. కార్యక్రమంలో నాగేంద్ర పట్టణ సహాయ కార్యదర్శి నాగేంద్ర, రామాంజి చేతి వృత్తుల సంఘం నాయకులు సాలవేముల సూరి ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, ఉమా గౌడ్ పాల్గొన్నారు.

గుడికట్ల సంబరాలు జయద్రం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: అనంతపురం జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో నవంబర్ నెల 19వనిర్వహించే గుడికట్ల సంబరాలను విజయవంతం చేయాలని జిల్లా కురుబ సంఘ అధ్యక్షులు రాజాంస శ్రీనివాసులు, బొమ్మనహాల్ మండల కురువ సంఘం అధ్యక్షులు పరమేశ్వర పిలుపునిచ్చారు. ఆదివారం రాయదుర్గం పట్టణంలోని శ్రీ రేవన సిద్దేశ్వర ఆలయంలో నియోజకవర్గ కురుబలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడి కట్ల సంబరాలకు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని, దాదాపుగా 250 పైగా కురుబల గుడికట్లు దేవాలయాల ఉత్సవమూర్తులు ఒకే తాటిపై వచ్చి అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమాన్ని చేయడం జరుగుతున్నది.. కనుక కురుబ సహెూదరులు, సోదరీమణులు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

1వ తేదీ నుంచి భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర - అనంతపురం: వచ్చే నెల 1వ తేదీ నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో టిడిపి జనసేన సంయుక్తంగా ఏర్పాటు చేసే ప్రభుత్వంలో వనగూరే మంచిని వివరించడానికి ఉమ్మడి కార్యాచరణ చేసుకుని ముందుకు నడవాలని కార్యాకర్తలకు దిశా నిర్దేశం చేశామని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు, ఎన్ఎండి ఫరూక్, జనసేన రాష్ట్ర నేత చిల్లపల్లి శ్రీనివాసరావు, టిసి వరుణ్ చిలక మధుసూదన్ రెడ్డి తెలిపారు. టిడిపి, జనసేన ఉమ్మడి సమన్వయ కమిటీ తొలి సమావేశంలో రాష్ట్ర దీనిపై రాష్ట్ర బృందాలు పర్యటనలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. నవంబరు 4వ తేదీ గుంటూరు, ప్రకాశం జిల్లాలు, 5వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లా, 6వ తేదీ అనంతపురం జిల్లా, 7వ తేదీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో పర్యటనలు చేయాలని సూచించారు.

18న మాదిగల విశ్వరూప సభ కరపత్రాలు విడుదల..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 18 న హైదరాబాద్ నందు చేపడుతున్న మాదిగల విశ్వరూప మహా సభకు సంబంధించిన కరపత్రాలుఆదివారం స్థానిక హరిజన హాస్టల్ వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ మాదిగల విశ్వరూప సభకు ఉరవకొండ నియోజకవర్గం నుండి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ గౌరవ సలహాదారులు సి. ఎర్రిస్వామి ఎం.భాస్కర్‌బాబు, ఎస్ దేవిడ్, గౌరవ అధ్యక్షుడు సాకే భాస్కర్, తాలూకా అధ్యక్షుడు సింగాడి దుర్గాప్రసాద్, ఆంధ్రప్రదేశ్ ఎంఇఎఫ్ కార్య నిర్వహణ కార్యదర్శి రవి శంకర్ అనంతపురం నగర కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు నాగభూషణం నరసింహులు ఉరవకొండ కమిటీ సభ్యులు సింగారెడ్డి జగదీష్, వెంకటేష్ రామకృష్ణ, సంపత్, కిషోర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 30, అక్టోబర్ 2023

పోలీసులు రక్తదాన శిబిరం ఏర్పాటు..

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని ఎం క్యూ ఏ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం నందు ఆదివారం పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా రక్తదాన కార్యక్రమం చేపట్టిన పెనుకొండ డివిజన్ పోలీసులు ముఖ్య అతిథిగా డీఎస్పీ హుస్సేన్ పీరా, సిఐలు, ఎస్ఐలు, పోలీసులు యువత పాల్గొని రక్తదానం చేశారు. డీఎస్పీ మాట్లాడుతూ ఆపద సమయంలో రక్తము చాలా విలువైనది అత్యవసరమైనది.. ఒక ప్రాణాన్ని నిలపటానికి రక్తం చాలా అవసరం పడుతుందని, పోలీసులు తమ వంతు సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, పోలీసులు అంకితభావంతో పనిచేస్తూ ఎన్నో తట్టుకొని సమాజానికి కూడా కొంత సేవ చేయాలని దృక్పథంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు.

రక్తదాతలే...ప్రాణదాతలు.. డీఎస్పీ వాసుదేవన్

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: ఈరోజుల్లో అన్నిదానాల కంటే రక్తదానమే గొప్పదని, రక్తదాతలే.. ప్రాణదాతలని పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఎస్ఐ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్, నల్లమాడ సిఐ రాజేంద్ర రక్తదాన శిబిరాన్ని సందర్శించారు. రోడ్డు ప్రమాద సమయాల్లో రక్తమే ప్రాణ వాయువుగా పని చేస్తుందన్నారు. యువత అప్పుడప్పుడు రక్త దానం చేయడం ఆరోగ్యకరమన్నారు. రక్తదాన శిబిరానికి హాజరైన 30 మంది రక్తదాతలకు డిఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదాతలకు డీఎస్పీ పండ్లు, శీతల పానీయాలు అందజేశారు. కార్యక్రమంలో నల్లమాడ సిఐ రాజేంద్ర, ఎస్సై మల్లికార్జున రెడ్డి, ఏఎస్ఐలు రమణారెడ్డి, కిషోర్‌రెడ్డి, జమేదార్ వెంకట రాముడు, వెంకటేశ్వర్లు, అల్లాబకాష్, సిబ్బంది నరేష్, కోలా అంజి, లోకేష్ పాల్గొన్నారు.

ఏసీబీ అధికారులకు సవాల్....!

పట్టుకోండి చూద్దాం...? నా దందా ఆపేదెవరు..
రిజిస్టర్ కార్యాలయంలో ఆ నలుగురు దే హవా...
పైసలిస్తేనే రిజిస్ట్రేషన్.. అధికారులు డమ్మీ...
సాయంత్రం సబ్ రిజిస్టర్ జేబులు ఫుల్.. ?

విశాలాంధ్ర-చిలుమత్తూరు: చిలమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అవినీతి అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది ప్రజలు భూములు క్రయ విక్రయాలకు వచ్చే ప్రజల నుంచి సబ్ రిజిస్టర్ భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మండలంలో ఆరోపణలు ఉన్నాయి. ఎకరా రిజిస్ట్రేషన్ చేయాలంటే 10 వేల నుంచి 30 వేల దాకా ముట్టు చెప్పాల్సిందే .. ఎన్నాళ్ళు పనిచేస్తామన్నది కాదు ఎంత సంపాదించా మన్నదే ముఖ్యంగా భావిస్తున్నారు అధికారులు.. ఏసీబీ అధికారులకు పట్టుకోండి చూద్దాం అంటూ సవాల్ విసురుతున్నారు.. అంతా మా ఇష్టం ప్రకారమే జరగాల్సిందే లేదంటే రిజిస్ట్రేషన్లకు బ్రేకులు తప్పవని అధికారులు చర్చించుకుంటున్నట్లుగా సమాచారం. భూ రిజిస్ట్రేషన్‌లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందిగా కలిగించకుండా అవినీతి అక్రమాలకు పాల్పడకుండా రైతులకు ప్రజలకు రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వం ఎన్నో సేవలు అందిస్తున్న అధికారుల తీరుమాత్రం మారలేదు ఏసీబీ అధికారులు చిలమత్తూరు వైపు కన్నెత్తి చూడకపోవడం తోనే దందా మితిమీరుతోంది. రిజిస్ట్రేషన్ కార్యాలయం లో నలుగురు మాత్రమే ప్రభుత్వ ఉద్యో గులు ఆ మిగిలిన ఆ నలుగురు ప్రవేట్ వ్యక్తులుగా చలా మణి అవుతూ కార్యాలయంలో హవా నడుపు తున్నారు ఆ నలుగురు చెప్పిందే రిజిస్టర్ గ్రీన్ సిగ్నల్ ఇస్తారు లేదంటే రెడ్ సిగ్నల్ ఇచ్చేస్తారని మండల ప్రజలు చర్చించుకుం టున్నారు. దళారులు ప్రైవేట్ వ్యక్తులు రోజంతా వసూలు చేసిన అవినీతి సొమ్ము సాయంత్రం అధికా రులు వాటాలు పంచుకొని జేబులో ఫుల్ చేసుకుని వెళ్తున్నారని భారీగా ఆరోపణలు ఉన్నాయి.. ప్రభుత్వానికి గండి కొట్టి అక్రమంగా లేవట్లేదు వేస్తే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అధికారులు పండుగ చేసుకొని భారీగా వసూల్లోకి పాల్పడుతున్నారు. ప్రభుత్వానికి గండి అయినా కొట్టు ఏమైనా కొట్టు నా వాటా నాకు రావాల్సిందే అని డాక్యుమెంట్ రైటర్లకు సబ్ రిజిస్టర్ రెడ్ సిగ్నల్ పంపిస్తారు. డాక్యుమెంట్ రైటర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే అనుమతి లేని లేఔట్ చకచకా రిజిస్ట్రేషన్లు క్రయ విక్రయాలు జరిగిపోతాయి.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏసీబీ కాల్ సెంటర్ కి కాల్ చేసేందుకు సిద్ధమైనట్లుగా గోరంట్ల చిలమత్తూరు లేపాక్షి కమ్యూనిస్టు పార్టీ నాయకులు సబ్ రిజిస్టర్ తీరుమారక పోతే సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసేం దుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ విషయంపై నాయకులు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు.

వార్డుల అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తరించాలి

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: వార్డుల అభివృద్ధి కార్యక్రమాలను మరింతగా విస్తరింపజేసి, ప్రజల సమస్యలు పరిష్కరించేలా అధికారులు, కౌన్సిలర్లు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. తొలుత మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మీ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం అజెండాలోని 114 అంశాలను చదివి వినిపించి కౌన్సిలర్ ద్వారా ఆమోదింప చేశారు. తదుపరి కౌన్సిలర్లు బూసెట్టి రామకృష్ణ, గోరకాటి పురుషోత్తం రెడ్డి, మాసపల్లి సాయికుమార్, బ్రహ్మయ్య చారి, వైస్ చైర్మన్ వేముల జయరాం రెడ్డి వార్డులలోని సమస్యలను చైర్మన్, దృష్టికి తీసుకొని వచ్చారు. మున్సిపల్ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, పలుమార్లు కౌన్సిల్ సమావేశానికి తెలిపిన ఫలితం లేదని తెలిపారు. స్మశాన వాటికకు పూర్తి దశలో స్థలం కేటాయించడం లేదని, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు త్వరితగతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పై సమస్యలన్నింటినీ కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి కొరత లేకుండా చేయాలని, వీధి దీపాలు పూర్తి దశలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు పార దర్శకంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. తదుపరి పట్టణంలో నూతన ఇళ్ళ భవన నిర్మాణాలు జరుగుతున్నావని, తప్పనిసరిగా మున్సిపల్ ఆఫీస్ ద్వారా టౌన్ ప్లానింగ్ అనుమతి తీసుకుని మున్సిపల్ ఆదాయ అభివృద్ధికి కౌన్సిలర్ల సహాయ సహకారాలు ఎంతో అవసరమని వారు తెలిపారు. వీధి దీపాలు పూర్తి దశలో ఈ నెలలోపు పూర్తి చేయాలని, ఇక మున్సిపాలిటీకి అతి ముఖ్యమైన రెవెన్యూ చాలా నెమ్మదిగా వసూళ్లు అవుతున్నాయని, వేగవంతంగా టీములవారీగా పన్నులను వసూలు చేసేలా చేపట్టాలని ఆదేశించారు. గతంలో ఏడు కోట్ల 80 లక్షలతో పనులు పూర్తి కావడం జరిగిందని, తదుపరి రెండవ దఫాగా మన ధర్మవరం మున్సిపాలిటీకి ఏడు కోట్ల 80 లక్షలు అనుమతి కావడం జరిగిందని, ఈ నిధులతో పట్టణ అభివృద్ధికి అతి ముఖ్యమైన రోడ్లు, కాలువలు, వీధి దీపాలు అభివృద్ధికి అవసరమయ్యే అంశాలపై కూడా మరో 45 రోజులలోపు పూర్తి చేయాలని వారు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో పాటు ఇంజనీరింగ్ ఈ ఈ- సత్యనారాయణ, డిఈ వన్నూరప్ప, మున్సిపల్ మేనేజర్ ఆనంద్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు శంషాద్ బేగం, వేముల జయరాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌లు మాచపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, కో ఆప్షన్ నెంబర్ భూ శెట్టి రామకృష్ణ, కార్యాలయ అధికారులు, వార్డు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

విజయసాయి రెడ్డీ నోరు అదుపులో పెట్టుకో

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశం నకు ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్సీపీ నాయకుల అధికార దురహం కారం పేట్రేగి పోతోంది.. అవినీతి, దుర్మార్గా లను ప్రశ్నిస్తే వారిపై ఎదురు దాడి చేయటం పోలీసు కేసులు పెట్టడం దౌర్జన్యాలు చేయటం నిత్య కృత్యం అయిపోయాయి.. రాష్ట్రంలో దోచుకో దాచుకో అనంచందగా పాలన ఉంది. మద్యంలో జరుగుతున్న అవినీతిని ఆధారాలతో పాటు చూపించి ప్రశ్నిస్తే దానికి సమాధానం చెప్పటం చేత కాక ప్రశ్నించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధేశ్వరిపై అవాకులు చవాకులు మాట్లాడటం మీ సిగ్గు లేని తనానికి నిదర్శనం అన్నారు. దగ్గుపాటి పురంధేశ్వరి జైలుకు వెళ్లి వచ్చిన నీతి నిజాయతీ అంటే దెయ్యాలు వేదాలు వల్లించి నట్లే అన్నారు. గొంతు నొక్కే పనులు ఇకనైనా మానుకుంటే మంచిది అన్నారు. ఇంకోసారి మా అధ్యక్షురాలు పై గానీ, బీజేపీ నాయకులపై కానీ వాగితే అందుకు తగిన మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో రామకృష్ణ, ముంతాజమ్మ, రామాంజినేయులు. శ్రీనివాసులు, రవి, ముత్యాలమ్మ, సుభద్రమ్మ, మధు, గోవిందు పాల్గొన్నారు.

పాత్రికేయునిపై దాడి చేసిన నిందితుల అరెస్టు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ డీఎస్పీ కార్యాలయం నందు ఆదివారం డీఎస్పీ హుస్సేన్ పీరా సమక్షంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి ఈనెల 27వ తేదీన గోరంట్లకు చెందిన సీమ వార్త రిపోర్టర్ ఈశ్వర్ పై దాడి చేసిన ధర్మవరానికి చెందిన నలుగురు వ్యక్తులను పెనుకొండలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అరెస్ట్ చేసినట్లు వివరాలను వెల్లడించారు. నిందితులు రాజు, రమేష్, చక్రవర్తి, శంకరాచారి,నలుగురు మిత్రులు ధర్మవరానికి చెందిన శివ అనే వ్యక్తి దగ్గర లక్ష రూపాయలు అప్పు చేసి సంవత్సరమైన తీర్చకుండా కాలయాపన చేస్తున్నందున శివగోరంట్ల పట్టణానికి చెందిన సీమవార్త రిపోర్టర్ ఈశ్వర్‌కు బంధువైనందున పంచాయతీ గోరంట్లకు మారింది. ఈశ్వర్ పై నలుగురు నిందితులతో మాట్లాడి మా అబ్బాయికి డబ్బులు ఇవ్వాలని లేకపోతే ఇబ్బందులు ఎదుర వుతాయని తెలుపగా కక్ష పెంచుకొని గోరంట్ల వచ్చి రెక్కీ నిర్వహించి పక్క ప్రణాళికతో ఈశ్వర్‌పై దాడి చేశారని పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో గోరంట్ల సిఐ సుబ్బరాయుడు, పెనుకొండ సిఐ రాజా, రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల..అపూర్వ కలయిక

విశాలాంధ్ర-రొళ్ల: మండల కేంద్రంలోని స్థానిక పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2005-2006 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం పాఠశాలలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో అలనాటి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, శివరామప్ప, గోవిం దప్ప, రాజరత్నం, నాగరాజు, గంగన్న, ఓబులప్ప, రాము, బోజేగౌడ, జయ రామప్ప, చిత్రలింగప్ప, శివన్న, శ్రీనివాస్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. వారి గురుభక్తిని చాటుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. విద్యను బోధించిన గురువులు మాట్లాడుతూ పాఠశాలలో విద్య అభ్యసించిన నాటి విద్యార్థులు నేడు ఉన్నత ఉద్యోగాలు పొందడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదరికం ఉన్నవారిని గుర్తించి ఏదైనా సహాయం చేయాలని తెలియజేశారు. అలానే ఈ కార్యక్రమం ద్వారా పేద విద్యార్థులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి వారికి ఆర్థిక సహాయం చేసేం దుకు ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు.నాటి విద్యార్థుల తల్లిదండ్రులు భార్యలు పిల్లలుతో పాటు ప్రముఖులు హాజరయ్యారు.

రాష్ట్రాన్ని సైకో రాజ్యంగా మారుస్తున్న జగన్

ఉద్యోగుల మీద హత్యాయత్నానికి దిగిన వైసీపీ సైకోలను శిక్షించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆదివారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత పాత్రికేయులతో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ఆర్టీసి ఉద్యోగుల మీద హత్యాయత్నానికి దిగిన వైసిపి సైకోలను శిక్షించాలని డిమాండ్ చేశారు.హారన్ కొట్టారని డ్రైవర్ మీద దాడికి దిగి విచక్షారహితంగా దాడి చేసి హత్యాయత్నానికి తెగబడిన జగన్‌రెడ్డి సైకోలను శిక్షించా లని గ్రామ గ్రామాన ఫ్యాక్షన్ సంస్కృతి తెచ్చేస్తు న్నారు, ఏ క్షణాన ఏ సైకో ఎవరి మీద, ఎటునుండి వడతాడో అర్థం కావటం లేదన్నారు. చిత్తూరు జిల్లా పీలేరు తాహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పైన వైస్సార్సీపీ నాయకులూ అనిల్ రెడ్డి, సునీల్ రెడ్డి దాడి చేయడం ఎలా చూడాలి అంటే గవర్న మెంట్ ఆఫీస్‌లో ప్రభుత్వ ఆఫీసర్స్ మీద దాడి చేయడం అంటే వ్యవస్థపై దాడి చేయడమే అన్నారు. డీజీపీ పోలీస్ వ్యవస్థ ఏమి చేస్తుందన్న దని ప్రశ్నించారు. ఈ ఘటనలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ..

క్యాంపు చైర్మన్ డివి.వెంకటేశులు

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంది అని క్యాంపు చైర్మన్ డివి. వెంకటేశులు, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం అధ్యక్షులు బంధనాథం రమణ, కార్యదర్శి- సిరివెళ్ల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణంలో 92వ ఉచిత వైద్య చికిత్స శిబిరం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిష్ణాతులైన వైద్యులైన డాక్టర్ కుళ్లాయప్ప, డాక్టర్ వెంకటేశ్వరులు, డాక్టర్ సాయి స్వరూప్, డాక్టర్ సుబ్రహ్మణ్య చేత రోగులకు వైద్య చికిత్సలను, ఆరోగ్య సలహాలను అందించారు. అనంతరం క్యాంపు చైర్మన్, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తాము దాతల సహాయ సహకారాలతో ఈ ఉచిత వైద్య చికిత్స శిబిరం నిర్వహిస్తుండటం తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. శిబిరం దాతలుగా వ్యవహరించిన శీలం సావిత్రమ్మ, శీలం శ్రీ రాములు, కుమారుడు శీలం రమ్య నాగమణి, శీలం జయప్రకాష్‌లను అభినందించి ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ కమిటీ వారు దాతల చేతుల మీదుగా ఒక నెలకు సరిపడు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సహాయ కార్యదర్శి బండి నాగరాజు, సభ్యులు అశ్వత్ నారాయణ, బండి ఆంజనేయులు, మేకల శివయ్య, పెద్దకోట్ల విజయ్, పెద్ద కోట్ల భాస్కర్, జి.ఆదినారాయణ పాల్గొన్నారు.

యూనిటీ ఆఫ్ రన్ విజయవంతం చేయండి : ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రం పుట్టపర్తిలో ఈనెల 31న చేపట్టిన యూనిటీ ఆఫ్ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ మాధవ్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. స్వాతంత్ర సమరయోధుడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ ఐక్యత సమగ్రత కాపాడడంలో కీలకపాత్ర పోషించిన మహనీయుడని, ఆయన జయంతి పురస్కరించుకొని ఈనెల 31న మంగళవారం, ఉదయం 7, గంటలకు ఉజ్వల ఫౌండేషన్ సమీపంలోని పెట్రోల్ బంక్ దగ్గర నుండి కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయం వరకు యూనిటీ ఆఫ్ రన్, కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని,. కార్యక్రమంలో ప్రజలు, క్రీడాకారులు, యువకులు, వ్యాయామ ఉపాధ్యాయులు, కళాశాల విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ ఎస్వీ మాధవ్ రెడ్డి కోరారు.

ఒంటి కాలుపై నిలబడి నిరసన..

చంద్రన్న అరెస్టు దారుణం

విశాలాంధ్ర-పుట్టపర్తి : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ వంటి కాలుపై నిలబడి టిడిపి నాయకులు ఆదివారం నిరసన తెలిపారు. సందర్భంగా జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ బాబుతో నేను బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం చేస్తున్నామన్నారు. అక్రమ అరెస్టుకు నిరసనగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి చంద్రన్నకు మద్దతుగా ఒంటి కాలు మీద నిలబడుకుని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం టిఎన్‌టియు నాయకులు కుంటిమద్ది రామాంజనేయులు,నాలుగవ వార్డ్ ఇంచార్జ్ భీమినేనికిష్టప్ప,తెలుగుదేశం పార్టీ నాయకులు హరినాథ్ చౌదరి,నాగరాజు,పీట్ల రమణ, శ్రీనివాస్, యశ్వంత్, కరుణాకర్, సుధ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం ..

విశాలాంధ్ర-ఓడిసీ రూరల్: పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఆదివారం గౌనిపల్లి గ్రామానికి చెందిన మల్లెల రమేష్ రక్తదానం చేశారు. పోలీసుల సేవలు మరువలేనివని, రక్తదానం మహాభాగ్యం అని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కావండి అని తెలిపారు. గౌనిపల్లి మల్లెల రమేష్, సోముశేకర్, జయచంద్ర, గౌరపూరం లక్ష్మీపతి తదితరులు రక్తదానం చేశారు. వీరికి ఒడిసి మండలం ఎస్సై బి మల్లికార్జున రెడ్డి అభినందించారు.

వ్యవసాయ పరిశోధన రాష్ట్ర కోకన్వీనర్‌గా సోమల ప్రకాష్ నాయుడు

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ పాతూరుకు చెందిన సోమల ప్రకాష్ నాయుడు, వ్యవసాయ పరిశోధనరాష్ట్ర కొకన్వీనర్‌గా ఎన్నిక అయ్యారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ బీజేపీలో మూడు దశాబ్దాల కాలం నుంచి, ముదిగుబ్బ పట్టణ అధ్యక్షుడిగా, మండలాధ్యక్షుడిగా జిల్లా కమిటీలో సభ్యుడిగా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కొనసాగుతూ, నేడు కిసాన్ మోర్చా వ్యసాయం పరిశోధన కోకన్వీనర్‌గా నియమించబడిన తనకు సహకరించిన, రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి, జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, మాజీ ఎమ్మెల్యే గోను గుంట్ల సూర్యనారాయణ, ఉత్తమ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సీసీ పనితీరుపై మహిళా సంఘాల ఆందోళన

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని ముదిగుబ్బ గ్రామ దళిత మహిళ సంఘంసభ్యులు మండల కేంద్రమైన గుడిబండలో హేమ మండలి సమైక్య సిబ్బంది సీసీ వెంకటేష్ విజయలక్ష్మి మహిళా సంఘ సభ్యులైన తమకు మా సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపి నమ్మించి రూ.6 లక్షల లోను మంజూరు చేసినట్లే చేసి.. అనంతరం సంఘంలో మీ అప్పులు ఉన్నాయి జమ చేసుకొని మిగతాది చెల్లిస్తానని అబద్ధం చెప్పి అన్యాయం చేశారని స్థానిక సర్పంచ్ కరుణాకర్‌గౌడ్‌కు న్యాయం చేయాలని మీడియా ద్వారా తెలియజేశారు. సర్పంచ్ కరుణాకర్ మాట్లాడుతూ సిసి వెంకటేశులు సంఘం నగదును అందజేసి న్యాయం చేయాలని, కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలియజేశారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు..

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: క్రీడలతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని చిగిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 67వ రాష్ట్రస్థాయి జూడో అండర్-14,17,19 బాల బాలికల టోర్నీని ఎమ్మెల్యే జ్యోతి వెలిగించి ప్రారంభించారు. తదుపరి 13 జిల్లాల నుంచి వచ్చిన కోచ్‌లు, క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు చక్కటి మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి దోహదపడతాయని తెలిపారు. టోర్నీలో తొలి మూడు స్థానాలు దక్కించుకున్న విజేత క్రీడలకు తాను ప్రత్యేకంగా ప్రోత్సాహక నగదును ఇస్తానని ప్రకటించారు. తదుపరి క్రీడాకారులకు తన సొంత నిధుల నుంచి రూ .1,50,000 వెచ్చించి కొనుగోలు చేసిన క్రీడాభిస్తులను అందజేశారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో చక్కటి ప్రతిభ కనపరిస్తే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉద్యోగాలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాప్ డైరెక్టర్ ఓబిరెడ్డి,జిల్లా కార్యదర్శి సుగుణమ్మ, అంజన్న, ఎంఈఓ.గోపాల్ నాయక్, ప్రధానోపాధ్యాయులు తిమ్మారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ప్రతాపరెడ్డి, సర్పంచు లు బాబయ్య, నాగానంద రెడ్డి, ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక రాంనగర్‌లో గల శ్రీ కోదండ రామాలయం దేవాలయంలో ఆదివారం ఉదయం10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సేవా భారతి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సిద్ధ ఆయుర్వేద యోగ ఉచిత వైద్య శిబిరంనకు విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తిరుమలేశు, నరేష్ బాబు, దాసరి రామన్న, రవీంద్ర దాస్ తెలిపారు. పక్షవాతానికి ప్రత్యేక వైద్య నిపుణులైన జైశ్రీరామ్ గురూజీ వైద్య చికిత్సలతో పాటు సలహాలు, సూచనలు ఇచ్చారన్నారు. వెన్నెముక, మోకాళ్లు, మెడ, భుజాలు, కీళ్ల నొప్పులు, పక్షవాతం,లివర్, గాల్ బ్లాడర్, కిడ్నీ సమస్యలు, కడుపు నొప్పి,వినికిడి లోపం(చెవుడు) గల సమస్యలను ప్రముఖ హైదరాబాద్ ఆర్తో న్యూరో, ఆక్యుప్రెజర్ వైద్య నిపుణులు గురూజీ జైశ్రీరామ్ వైద్య చికిత్సలను 75 మంది రోగులకు అందించారు. ఈ శిబిరం ప్రతినెలా ఉచితంగానే నిర్వహించనున్నట్లు చెప్పారు. గురూజీ శిష్యుడు రాఘవేంద్ర పాల్గొన్నారు.

శ్రీవారి మహా పాదయాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నుండి తిరుమలకు ముక్కోటి ఏకాదశి సందర్భంగా అనగా డిసెంబర్ 23వ తేదీ పర్వదినాన పురస్కరించుకొని, శ్రీ గోవింద మాల ధారణ సేవా కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన శ్రీవారి మహా పాదయాత్రను జయప్రదం చేయాలని దేవత కృష్ణమూర్తి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గోవింద దీక్షల తీసుకొని భక్తాదులు ఏడు వారములు అనగా ఈనెల 31 వ తేదీ నుండి నవంబర్ 4 వరకు మండల దీక్షలు, నవంబర్ 10 నుండి 11వ తేదీ వరకు దీక్షలు చేపట్టవచ్చునని తెలిపారు. భక్తులు విరివిరిగా దీక్షలు ధరించి మహా పాద యాత్రలో పాల్గొనాలని కోరారు. వివరాలకు కమిటీ సభ్యులు దేవతా కృష్ణమూర్తి, పోష నాగరాజు, మాడుగుండ్ల రంగస్వామి, బద్దెల రమణ, గుర్రం లక్ష్మీనారాయణ, లింగం నారాయణస్వామి, అన్నంరామాంజనే యులపత్రీను 9440506071కు ఫోన్‌చేసి తెలుసుకోవచ్చు తెలిపారు.

శివాలయానికి రూ.10 వేల విరాళం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని వైఎస్ కాలనీలో గల శివాలయమునకు 27వ వార్డు కౌన్సిలర్ డోలా ఓబులమ్మ, భర్త, వార్డ్ ఇంచార్జ్ డోలా రాజారెడ్డి దంపతులు ఆదివారం వారి చేతుల మీదుగా పదివేల రూపాయలు విరాళంగా అందజేశారు. శివాలయ అర్చకులు, కమిటీ వారు ఆ దంపతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపి, వారి పేరిటన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డోలా రాజారెడ్డి దంపతులు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకున్న సంపాదన లో కొంతమేరకు ఆలయాలకు సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తే మానవతా విలువలు పెరుగుతాయని తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: కావలి డిపోకు చెందిన డ్రైవర్ పై దాడి చేసిన వారిని వెంటనే కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ధర్మవరం ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, జిల్లా అధ్యక్షులు కేవి. నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం డిపో లో గేట్ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి తమ నిరసనను తెలిపారు. నాగార్జున రెడ్డి, నరసింహులు, ఆదినారాయణ, ముస్తఫా మాట్లాడుతూ ఆర్టీసీ రంగంలో డ్రైవర్ల పాత్ర ఎంతో కీలకంగా ఉందని, సుఖవంతమైన ప్రయాణాన్ని ప్రయాణికులకు అందిస్తూ సకాలంలో గమ్యస్థానాన్ని డ్రైవర్ చేరుస్తున్నాడని తెలిపారు. అటువంటి డ్రైవర్ కావలి డిపోకు చెందిన డ్రైవర్ పై ముందు ఉన్న వీలర్ బస్సు దగ్గర అడ్డంగా ఉండడంతో హారన్ కొట్టినందుకు, విచక్షణారహితంగా దాడి చేయడం సరైన పద్ధతి కాదని తెలిపారు. డ్రైవర్‌కి న్యాయం జరిగే వరకూ మా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఏపీ రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంక్షేమ సేవా సంఘం ఉపాధ్యక్షుడిగా బోనాల మారుతి గోవింద ప్రసాద్

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర తొగట వీర క్షత్రియ సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ధర్మవరం పట్టణానికి చెందిన బోనాల మారుతి గోవింద ప్రసాద్ ను నియామకం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు మోడెం వీరాంజనేయ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. తదు పరి బోనాల మారుతి గోవింద ప్రసాద్ మాట్లాడుతూ చేనేతల సం క్షేమం కోసం తనవంతుగా కృషిచేస న్యాయం చేకూరుస్తానని తెలిపారు. చేనేత మిత్రులు, తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర-బత్తలపల్లి : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ఆమోదించి, చట్ట భద్రత కల్పించాలని దళిత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం బత్తలపల్లి అంబేద్కర్ కాలనీ, పోట్లమర్రి ఎస్సీ కాలనీలో ఉదయం ఎంఈఎఫ్ నాయకులు నాగరాజ్, ఎమ్మార్పీఎస్ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు బుదెప్ప, బత్తలపల్లి పాముల పెద్దన్న, ఘంటాపురం కాటమయ్య, గజ్జల రామాంజి, నారాయణ, పూజారి పెద్దన్న, మాతంగి మోహన్, మాతంగి జయరాం, పోట్లమరి నిరంజన్ విశ్వరూప మహాసభ చలో హైదరాబాద్ కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ చేశారు.